


Brother Jim(USA) trained thousands of Pastors, Evangelists,Bible women and believers in India through his eight visits.

Pastor D. John Moses who is the translator works as a Pastor in India. He studied Master of Divinity (M.Div) at Union Biblical Seminary, Pune, India. He is married to Pushpa. He is having one daughter Sara.

Life Outreach Ministries International India is winning the lost for Christ, planting new Churches, training the Pastors&Leaders in India, helping the poor&orphan children in Jesus name in India. Pastor Charles Lapa (PNG) is the founder of LOM International. Pastor Paul Jones is the International Missions Director of LOM International.

# BIBLE INSTITUTE STUDENT OUTLINE

Author : Brother Jim (USA)

# బైబిల్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి రూపురేఖ

రచయిత బ్రదర్ జిమ్ (యు.ఎస్.ఎ)



JESUS IS LORD

# Bible Institute Student Outline

Author : **Brother Jim** (USA)

# బైబిల్ ఇన్స్ట్యూట్ విద్యార్థి రూపురేఖ

రచయిత : **బ్రదర్ జిమ్** (యు.ఎస్.ఎ)

**Translated by :**

**Rev. D. John Moses, M.A.,M.Div.**

**అనువాదం : రెవ. డి. జాన్ మోజెస్, M.A.,M.Div.**

*For Copies:-*

**Life Outreach Ministries International India,**
Pastor D.John Moses,
D.No.9-12-14/4, Market Road,
Near St Anns School,
Nidadavole-534301,
W.G.D, A.P.India.
Email:johnmoseshyd@gmail.com
Mobile : 9573543859
Wedsite:www.lomiindia.org.

## Introduction

It is my privilege to introduce Brother Jim (USA). Bible Institute Student Outline in Telugu language will touch the hearts of all believers.

II Timothy 2:15 tell us to, study to show yourself approved unto God, a workman that needs not to be ashamed, rightly dividing the world of truth.

On behalf of LOM International we welcome this great Bible Institute Student Outline in Telugu language to our LOM Churches in India.

I would personally like to thank Brother Jim (USA) for his service in Christ to our Indian work, and also to our dear Leader in charge, Pastor John Moses Desabathula, may God's blessings always be upon you.

Yours in His Service
Pastor Paul R Jones,
International Missions Director,
Life Outreach Ministries International.

# విషయ సూచిక


పేజీ సంఖ్య

తరగతి 1 : బైబిలు యొక్క ఉన్నతమైన దృష్టి - 5

తరగతి 2 : బైబిలు గుండా సత్వర నడక - 8

తరగతి 3 : దేవుని లక్షణములు లేక తన కొరకు దేవుని వివరణము- 11

తరగతి 4 : కుమారుడైన వ్యక్తి లేక యేసు, తన్ను గూర్చి తాను సాక్షమిచ్చురీతిగ - 15

తరగతి 5 : పరిశుద్ధాత్మ వ్యక్తి - 18

తరగతి 6 : త్రిత్వము, దేవుని ఐక్యత - 21

తరగతి 7 : మానవుడు మరియు పాపము సమస్య - 24

తరగతి 8 : దేవుని రక్షణ ప్రణాళిక - 25

తరగతి 9 : మూడవ జీవితము లేక క్రీస్తునందు నూతనత్వము - 26

తరగతి 10 : రెండు ఆజ్ఞలు, నూతన ఆజ్ఞ మరియు గొప్ప పని - 27

తరగతి 11 : ఆత్మ నింపుదల జీవితము ఫలితములచే ఋజువగును - 28

తరగతి 12 : అనుసరించు లేక రూపాంతరము - రోమా 12:1,2 - 29

తరగతి 13 : సంఘము, సహవాసము మరియు ఆరాధన - 30

తరగతి 14 : పరలోకము మన గొప్ప నిరీక్షణ - 32

తరగతి 15 : ముగింపు ఆలోచనలు మరియు ప్రశ్నలు మరియు జవాబులు - 33

# బైబిలు ఇన్స్టిట్యూట్ విద్యార్థి రూపురేఖ

**తరగతి 1: బైబిలు యొక్క ఉన్నతమైన దృష్టి**

తెలియజేయుటకు : మనము దేవుని ఎలా తెలుసుకోగలము?

1. వేరే వ్యక్తిని తెలుసుకొను రీతితో ఒకడు అతనితో సంబంధము లేక ఒక రకమైన బంధమును కలిగియుండాలి.
2. దేవుడు మహానీయుడు – వేరైన రూపు మరియు స్వతంత్రమైన స్వభావము గలవాడు మరియు
   స్వతంత్రమైన మనుష్య స్వభావమును గలవాడు
3. అనంతమైన, భౌతికాతీతమైన దేవుని పరిమితము, స్వాభావికమైన మానవుడు తెలిసికొనజాలడు, దేవుడు తన్ను తాను మానవునికి తెలియజేయబడితే తప్ప దేవుని తెలుసుకొను అర్థము

1. సాధారణ బయలుపాటు

A. స్వభావమునందు – రోమా 1:20, కీర్తనలు 19:1

B. మనిషిలో – రోమా 2:14–16

C. దేవుని రక్షణ జ్ఞానమును తీసుకొనువచ్చుటకు ఇవి చాలవు

2. ప్రత్యేకమైన బయలుపాటు

A. దేవుడు లేఖనములలో మాట్లడెను – హెబ్రీయులకు 1:1

B. అవతారమునందు దేవుడు కనబడెను – హెబ్రీ 1:2 యోహాను 14:9

C. ఈశ్వరావిర్భావములు – దేవుడు ప్రత్యేక జనులకు అగుపడెను అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, మోషే

D. కలలు మరియు దర్శనములు – యాకోబు నిచ్చెన, దానియేలు

E. అద్భుతములు మరియు సూచక క్రియలు

బైబిలు : అది ఎలా దేవుని వాక్యము కాగలదు?

దైవావేశము



నిర్వచనము : ఆ కారణము తెలియని శక్తి దానిలో ఆత్మ పవిత్ర లేఖనము గ్రంథకర్తలమీద ఉంచెను.

వారిని నడిపించు రీతిగ, వారు వాడిన పదజాలమునందు, సమస్త తప్పిదములు మరియు తీసువేయుటయందు సంరక్షించెను.

2 తిమోతి 3:16 "దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము" నిజముగ, దేవుడు ఊదినది.

2 పేతురు 1:21 "ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్చను బట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి". – దేవుని నుండి పరిశుద్ధాత్మ ద్వారా ప్రత్యక్షత వచ్చెను.

నోట చెప్పిన – కేవలము భావనలు కాదు. కాని నిజానికి పదములు

– 1 కొరింథీ 2:13

"ఆత్మీయమైన సంబంధమైన సంగతులతో ఆత్మీయ పదములు/మాటలు కలుపుట"

సంపూర్ణమైన – సమస్తము, నిర్భంధము లేకుండా

ఐక్యత– 1550 సంవత్సరాల పరిధిలో వ్రాయబడెను 40 మంది వేరువేరు గత చరిత్రలు గల గ్రంథకర్తలు వ్రాసిరి. వారు వేర్వేరు ప్రాంతములకు చెందినవారు, వారు 3 భాషలలో వ్రాసినను, సంపూర్ణ సామరస్యములో నున్నది.

యేసుని సాక్ష్యము – యోహాను 10:35 "దేవుని వాక్యము"

యేసుని వాగ్ధానము – యోహాను 14:25,26 "పరిశుద్ధాత్మ అన్ని సంగతులు మీకు బోధించును"

ఒక ఋజువుగ నెరవేర్చబడిన ప్రవచనము – యెషయా 48:3,5; రోమా 1:1–4 గలతీ 1:11,12, 1 కొరింథీ 2:18, 1 థెస్స 2:13, హెబ్రీ 2:3,4 లను చూడుడి.

పొరపాటు పడనితనము

మూల చే(వ్రాలునందు బైబిలు బోధించు (ప్రతీది సత్యము, ఆ బోధ సిద్ధాంతము, చరిత్ర, విజ్ఞానశాస్త్రము, భౌగోళికశాస్త్రము, భూగర్భ శాస్త్రము లేక ఇతర శాఖలు లేక జ్ఞానము కావచ్చును.

యేసుని సాక్ష్యము– మత్తయి 4:4; 5:18

**అధికారము**

దేవుని వాక్యము, కేవలము దేవుని మాటలు మాత్రమే కాదుకాని

2 తిమోతి 3:16

"ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు

శిక్షణ చేయుటకును

ప్రయోజనకరమై యున్నది."

బాహ్యమైన అధికారము – మానవుడు అర్థముచేసుకొనుటకు పరిమితమైనది కాదు

సంపూర్ణాధికారము – అంతియముగ మానవుని నిరాకరణకు లోబడి లేదు

పనిచేసెడు అధికారము– మానవుని అంతరంగ వ్యక్తిలోనికి చొచ్చుకొనిపోవును

– హెబ్రీ 4:12

పూర్తి అధికారము–లేఖనము మూయబడినది, ఈ దినమున

వ్రాయబడినదికాదు ప్రకాశింపజేయునది.

చదువువాడు లేక వినువాడు బైబిలును అర్థము చేసుకొనుటకు పరిశుద్ధాత్మచేత ప్రకాశింపచేయబడుటకు

సహకరించును మరియు అది సత్యమని మరియు దేవుని వాక్యమని నిర్ధారణ కల్గించును.



యోహాను 16:3, 1 కొరింథీ 2:10–12

గ్రంథ సంబంధమైన / సూత్రానుబద్ధమైన

నిర్వచనము : కొలవబడినది లేక అంగీకరించదగ్గది

**సూత్రానుబద్ధమైన / గ్రంథ సంబంధమైనదని నిర్ధారించుటకు కారకములు**

1. అపోస్తలుల రచన
2. సంగతులు
3. సార్వత్రిక అంగీకారము
4. ఆవేశపరమైన నిర్ధారణ
5. ఇతర లేఖనముతో అంగీకారము చేయు

300 సంవత్సరాల కాల పరిమితిలో చర్చలు చేయబడెను మరియు నిర్ణయించబడెను.

**రెండవ తరగతి : బైబిలు గుండా సత్వర నడక**

**పాత నిబంధన**

| | | |
|---|---|---|
| పంచ కాండములు | – | ధర్మశాస్త్రముల గ్రంథములు |
| ఆదికాండము | – | ఆరంభముల గ్రంథము |
| నిర్గమ కాండము | – | దేవుని విమోచన |
| లేవీయ కాండము | – | ప్రాయశ్చిత్తము, పరిశుద్ధత, ఆరాధన |
| సంఖ్యాకాండము | – | ఎడారిలో అవిధేయత |
| ద్వితీయోపదేశకాండము | – | వ్యాఖ్యానము మరియు ఉపదేశము |

**చరిత్ర**

| | | |
|---|---|---|
| యెహోషువ | – | భూమిని జయించుట |

| | | |
|---|---|---|
| న్యాయాధిపతులు | - | పాపము, తీర్పు మరియు విమోచన |
| రూతు | - | విడుదల మరియు విశ్రాంతి |
| సమూయేలు మొదటి గ్రంథము | - | సౌలు మరియు దావీదు |
| సమూయేలు రెండవ గ్రంథము | - | దావీదు రాజు |
| మొదటి మరియు రెండవ రాజులు | - | మహిమ నుండి చెరకు కొనిపోబడుట |
| మొదటి మరియు రెండవ దిన వృత్తాంతములు | - | యూదా ఒక చక్రవర్తి క్రింద |
| ఎజ్రా | - | చెర నుండి ఇశ్రాయేలు తిరిగివచ్చుట |
| నెహెమ్యా | - | భౌతికమైన, ఉజ్జీవము,ఆత్మీయమైన తిరిగి కట్టుట |
| ఎస్తేరు | - | తన జనులకు దేవుని కాపుదల |

**కవిత్వము**

| | | |
|---|---|---|
| యోబు | - | నొప్పినొందుట యందు మధ్యలో దేవునిలో నమ్మిక |
| కీర్తనలు | - | స్తుతి మరియు సూచన |
| సామెతలు | - | జీవించుటకు కార్యరూప జ్ఞానము |
| ప్రసంగి | - | దేవుడులేకున్న ఉన్న శూన్య జీవితము |
| పరమ గీతములు | - | ఐక్యత మరియు అన్యోన్యత |

**పెద్ద ప్రవక్తలు - పెద్దవి**

| | | |
|---|---|---|
| యెషయా | - | మహిమగల యెహోవా |
| యిర్మీయా | - | తీర్పు గ్రంథము |
| విలాప వాక్యములు | - | దుఃఖము నందు విలాపము |
| యెహెజ్కేలు | - | ప్రభువు యొక్క మహిమ |
| దానియేలు | - | సార్వభౌమ దేవుడు |

**చిన్న ప్రవక్తలు - చిన్నవి**



| | | |
|---|---|---|
| హోషేయ | - | ప్రేమ మరియు కృప |
| యోవేలు | - | ప్రభువు దినము |
| ఆమోసు | - | పాపము మరియు తీర్పు |
| ఓబద్యా | - | ఎదోము మీద తీర్పు |
| యోనా | - | లోకమునకు దేవుని కృప |
| మీకా | - | వచ్చుచున్న మెస్సీయా |
| నహూము | - | నినివెకు దుఃఖము |
| హబక్కూకు | - | నీతిమంతుడు విశ్వాసమూలముగ జీవించును |
| జెఫన్యా | - | నిర్జన మగు దినము మరియు విమోచనము |
| హగ్గయి | - | దేవుని మహిమార్థము మందిరము కట్టుట |
| జెకర్యా | - | సమస్త భూమి మీద రాజు |
| మలాకీ | - | మనిషి దేవుని దొంగిలిలునా? |

**నూతన నిబంధన**

**చరిత్ర**

| | | |
|---|---|---|
| మత్తయి | - | యేసు, రాజు |
| మార్కు | - | యేసు, సేవకుడు |
| లూకా | - | యేసు, పరిపూర్ణ మానవుడు - దేవుడు |
| యోహాను | - | యేసు, దేవుని కుమారుడు |
| అపోస్తులుల కార్యములు | - | ఆదిమ సంఘములోని పరిశుద్ధాత్ముడు |

**పత్రికలు**

| | | |
|---|---|---|
| పౌలు వ్రాసినవి | - | అపోస్తలుడైన పౌలు చేత వ్రాయబడెను |
| రోమీయులకు | - | పౌలు వ్రాసిన సువార్త |
| మొదటి మరియు రెండవ కొరింథీయులకు | - | సిలువ సిద్ధాంతము |
| గలతీయులకు | - | దేవుని కృపయందు క్రైస్తవ స్వేచ్ఛ |
| ఎఫెసీయులకు | - | సార్వత్రిక సంఘము |

| | | |
|---|---|---|
| ఫిలిప్పీయులకు | - | ఆనందము |
| కొలస్సియులకు | - | క్రీస్తుని శ్రేష్టత్వము |
| మొదటి మరియు | | |
| రెండవ థెస్సలోనీకయులకు | - | క్రీస్తుని రెండవ రాకడ |
| | - | ప్రభువు కొరకు ఎదురుచూచుచుండుట |
| మొదటి మరియు | | |
| రెండవ తిమోతి | - | దైవభక్తి మరియు సంఘకాపరి సంరక్షణ |
| | - | సహనము |
| తీతుకు | - | దేవుని సిద్ధాంతమును హత్తుకొనుట |
| ఫిలేమోనుకు | - | క్షమాపణ |
| హెబ్రీయులకు | - | క్రీస్తుని ఆధిక్యత |
| యాకోబు | - | సజీవ విశ్వాసము |
| మొదటి మరియు | | |
| రెండవ పేతురు | - | బాధల సమయములందు నిరీక్షణ |
| | - | నిజ జ్ఞానము |
| మొదటి రెండవ మరియు | | |
| మూడవ యోహాను | - | దేవునితో సహవాసము |
| యూదా | - | సత్యము |
| ప్రవచనము | - | ఆతిధ్యము |
| ప్రకటన గ్రంథము | - | రాబోవునది |

**మూడవ తరగతి : దేవుని లక్షణములు లేక తన కొరకు దేవుని వివరణము**

దేవుని గురించిన ఉత్తమమైనది ఆయనను బైబిలునందు చదివిన మనకు తెలియును. ఆయన పనులను,



ఆయన లక్షణములు పాలించును. తన్ను గూర్చి వాక్యమునందు తాను చేర్చుకొను వినినప్పుడు ఆయనను గురించి ఆత్మీయముగ తెలిసికొందుము.

పరిశుద్ధత

నిర్వచనము : దేవుడు పరిపూర్ణుడు, వేరుగనున్నవాడు లేక సమస్తము చేయును మరియు పాపమునకు వేరుగ ఉన్నవాడు. 1పేతురు 1:16. నిర్గమ 15:11, లేవీ 11:44, యెహోషువ 24:19, 1 సమూ 6:20, యెషయా 40:25, యెహెజ్కేలు 39:7, కీర్తనలు 22:1-3

నీతి

నిర్వచనము : సంబంధ బాంధవ్యములకు పరిశుద్ధత అన్వయించుటకు. దేవుని ధర్మశాస్త్రము మరియు ఆయన కార్యములు సరిగ్గ సరైనవి.

కీర్తనలు 19:7-9, యిర్మీయా 9:24

న్యాయము

నిర్వచనము : నీతిపరమైన సమతుల్యము దేవునికి కలదు, దేవుడు పక్షపాతము చూపడు.

అ.కా. 10:34-35, రోమా 2:11

న్యాయము

నిర్వచనము : సమస్తము మీద అన్ని మార్గములలో మరియు అన్ని విషయములయందు

1 దినవృత్తాంతములు 29:11,12; 2 దినవృత్తాంతములు 20:6, కీర్తనలు 115:3, కీర్తనలు 2:1,2:4

ఆధిపత్యము

నిర్వచనము: దేవుడు సర్వోత్తముడైన పాలకుడు, తనకు బయటనున్న అధికారమునకు స్వతంత్రుడు.

ఎఫెసీ 1, దానియేలు 4; కీర్తనలు 135:5,6, 103:19, అ.కా. 17:24-28

శాశ్వతత్వము

నిర్వచనము : తరువాత వెనుక వచ్చెను సమయమునకు దేవుడు అతీతుడు ఆయన సమయమును పుట్టించెను.

ఆది కాండము 21:33, కీర్తనలు 90:2

మార్పుచెందని తనము :

నిర్వచనము : దేవుడు మారనివాడు మరియు తన తత్వమునందు మారనివాడు

కీర్తనలు : 102:27, మలాకి 3:6, యాకోబు 1:17, నిర్గమ కాండము 3:4, హెబ్రీ 1:12;

సంఖ్యాకాండము 23:19, 1 సమూయేలు 15:29, యెషయా 54:10

సర్వజ్ఞుడు :

నిర్వచనము : సకలమైన వాస్తవములను మరియు సర్వమైన సంగతులు దేవునికి తెలుసు

కీర్తనలు 139:1-4, 16:147-4,5, మత్తయి 11:21, కీర్త 33:13-15, మత్తయి 6:8,32

సర్వంతర్యామి :

నిర్వచనము : దేవుడు అన్నిచోట్ల ఉన్నవాడు

కీర్తనలు : 139:7-12, యిర్మీయా 23:23,24

సర్వశక్తిమంతుడు

నిర్వచనము : దేవుడు సర్వశక్తిగలవాడు

మత్తయి 19:26, ప్రకటన 19:6, ఆదికాండము 1, దానియేలు 4:35, యోబు 26:5-14

ప్రేమ

నిర్వచనము : మానవుల అత్యుత్తమమైన మంచిని తన స్వంత అనంతమైన మూల్యమువద్ద దేవుడు కోరును.

కీర్తనలు 103:17, ఎఫెసీయులకు 2:4,5, 1 యోహాను 4:8,10, యోహాను



3:16, యిర్మీయా 31:3

రోమా 8:35-39

మంచితనము

నిర్వచనము : దీవెన, కనికరము మరియు కృపల ద్వార చూపబడు దేవుని లక్షణముగ కనబడుచున్నది.

నిర్గమ 33:19, కీర్తనలు 145:9

సత్యము

నిర్వచనము : దేవుడు సత్యమై యున్నాడు, సత్యమును మాట్లాడువాడు, నమ్మదగినవాడు.

1 సమూయేలు 15:29, యోహాను 17:17,19; హెబ్రీయులకు 6:18, తీతుకు 1:2

దయ

నిర్వచనము : దేవుడు మృధువైన హృదయముగలవాడు, దిక్కులేనివారికి, అవసరతలగలవారికి దయచూపును.

ఆయన ప్రేమించువాడు మరియు పడిపోయినవారిని అనర్హులయందు కనికరము గలవాడు

నిర్గమ 3:7, 17, కీర్తనలు 103:17, మత్తయి 9:36,2 కొరింథీ 1:3, 1 రాజులు 3:6, కీర్తనలు136:1, 1 పేతురు 1:3

నమ్మకముగలవాడు :

నిర్వచనము : దేవుడు సత్యుడని రుజువుచేయబడుట, తన వాగ్ధానములను ఆయన నెరవేర్చును.

సంఖ్యా కాండము 23:19, కీర్తనలు 89:2, 1 థెస్సలోని 5:24

వ్యక్తిత్వము

నిర్వచనము: దేవుడు స్వకీయమైనవాడు, స్వంతముగ తెలిసికొనుట, చిత్తము,

తెలివి మరియు స్వతంత్రతలు కలిగినవాడు

నిర్గమ 3:14, ఆదికాండము 3

అంతము లేని

నిర్వచనము : దేవుడు అంతములేనివాడు

1 రాజులు 8:27, కీర్తనలు 145:3, అ.కా. 17:24

**తరగతి నాలుగు : కుమారుడైన వ్యక్తి లేక యేసు, తన్ను గూర్చి తాను సాక్ష్యమిచ్చురీతిగ**

ఇశ్రాయేలు జీవితము ఉదాహరణలు అనుదినమునకు సంబంధించినవి. యేసు తనకు తాను వివరించుటకు వాడెను. ఈ తారతమ్యముల ద్వార, ఆయన ఎవరు మరియు ఆయన ఏమి చేయనో ఆయన బోధించెను, తన్ను తాను మనకు తెలియజేసికొనునట్లు ఈ సామాన్యమైన ఉదాహరణలను వాడెను.

A. దేవుని కుమారుడు

యోహాను 2:16, 5:17, 5:19–47, 8:18,19

తనకు తానుగ దేవుని కుమారుడనని ఎన్నడును అనలేదు దాని అర్థము ఒకటి కలదు అని భావము. ఆయన ఎల్లవేళల దేవుని కుమారుడని పిలువబడెను.

కుమారుడుగ మనిషికి లేని శక్తి మరియు అధికారమును ఆయనకు ఉన్నవి.

కుమారునిగ, తండ్రికి సంబంధించిన అన్ని సంగతులయందు వారసుడు

B. మనుష్య కుమారుడు

యోహాను 3:13,14; 6:27; 8:28

పరిపూర్ణ దేవుడు అయినప్పటికి, యేసు పరిపూర్ణ మానవుడు. తన్ను తాను వేరే ఇతర నామములకన్న ఎక్కువగతాను మనుష్యకుమారుడనని చెప్పుకొనెను.

మనిషిగ, మనకు చెందిన సమస్తము అర్థము చేసుకొనగలడు – మన బాధలు, మన సమస్యలు, మన దుఃఖములు, మన భయములు.

మనుష్య కుమారుడు ఎత్తబడెను (సిలువ మీద) పాపికొరకు త్యాగము

C. జీవాహారము



యోహాను 6:35,41, 48–51,58

రొట్టె అనునది ప్రజలయొక్క ప్రధానమైన ఆహారము. అది లేకుండా వారు చనిపోవుదురు. యేసు చెప్పినది ఏమనగా ఆయన భాగమును నిరంతరము లేకుండ మనమును చనిపోవుదమని ఆయనలో జీవముండెను. ఆ జీవము మనలను నిలుపుచున్నది.

D. దేవుడే తనకు తాను

యోహాను 7:28 – 30

యోహాను 8:24

యోహాను 8:58

యోహాను 10:30

కొందరు చెప్పునదేమనగా యేసు ఎన్నడును తాను దేవుడనని చెప్పలేదని అది అసత్యము. "నేనే" అని ఆయన అన్నప్పుడు ఆయనను యూదు నాయకులు స్పష్టముగ అర్థముచేసికొనిరి. ఈయన తనకు తాను దేవుడనని చెప్పుకొనుచున్నాడనిమరియు దైవదూషణకు ఆయనను రాళ్ళతో కొట్టి చంపవలెనని వారు ప్రయత్నించిరి.

E. జీవజలము

యోహాను 7:37,38

నీరు లేకుండా మనిషి జీవించలేడు. ఆహారము లేకుండా మరణించుటకు ముందుగ మనము నీరు లేకుండా ఉన్న యెడల మరణించుదుము. పంట పొలములకు కూడ ఎదుగుటకు నీరు చాల ప్రాముఖ్యమైనది. యేసు చెప్పెను మనలను జీవింపచేయు ఆత్మీయ జలము తానేనని మరియు ఆయనయందు, మనము ఎన్నడును దప్పిదొనమని

F. లోకమునకు వెలుగు

యోహాను 6:12, 9:5, 12:35,36,46

వెలుగు లేకుంటే పూర్తిగ అంధకారమగును, పాపపులోకము చీకటి లోకముగ ఉండెను. సమస్త విశ్వాసులకు వెలుగిచ్చుటకు యేసు పైనుండి వెలుగుగ వచ్చెను.

బైబిలునందు, వెలుగు మంచిదిగ కనబడెను మరియు చీకటి చెడుగ కనబడెను. ఆయన కేవలము వెలుగు కాదుగాని ఆయనే వెలుగు. మనము కూడ లోకమునకు వెలుగుగా ఉండాలి. ఇతరుల మీద యేసుని వెలుగును ప్రశరింపచేయవలెను.

G. గొఱ్ఱెలకు ద్వారము

యోహాను 10:7-10

మూయబడిన ద్వారము దొంగలు మరియు దోచుకొనువారు రాకుండ కాచును. లోపలనున్న వారికి ఇది కాపుదల. యేసు మన గొప్ప కాపుకాయువాడు. ఎవరు మనకు హాని చేయకుండ మనము ఆయనతో ఉన్నయెడల ః

H. మంచి కాపరి

యోహాను 10:11-18

ఆయన తన గొఱ్ఱెలను ఎరుగును మరియు తన గొఱ్ఱెలు ఆయనను ఎరుగును. మనకు సాన్నిహిత్యముగ నున్న నాయకుడు యేసు. మనలోని ప్రతి ఒక్కరిని ఆయన ఎరుగును. మరియు మనలోని ప్రతీ ఒక్కరి యెడల ఆయన శ్రద్ధ కలిగియున్నాడు. మన కొరకు తన ప్రాణమును పెట్టెను. దానికన్న వ్యక్తిగతమైనది వేరొకటి లేనేలేదు.

I. పునరుత్థానము మరియు జీవము

యోహాను 11:25,26

పాపము వలన వచ్చు జీతము మరణము మరియు అందరును చావవలసినవారు. యేసు మృతులను లేపువాడు మరియు నూతన జీవమును ఇచ్చువాడు. మనము పాపమునందు చచ్చినను, పాపము మరియు మరణపు బంధకముల నుండి తనలో నూతన జీవములోనికి ఆయన మనలను తెచ్చెను. చనిపోయి లేచుట ద్వార ఆయన మరణమును గెలిచెను.

ఆయనవలె మనము కూడ చనిపోయినను లేతుమని శాశ్వతముగ మనము ఆయనతో జీవించుదమని ఆయన వాగ్ధానము చేసెను.

J. మార్గము, సత్యము, జీవము



యోహాను 14:6

యేసు మాత్రమే రక్షణ మార్గమైయున్నాడు. తనతో సమాధానపురచుటకు ఉన్న కేవలము మార్గము. ఆయన సత్యము,ఆ వాక్యము శరీరధారియై మన మధ్య నివసించెను. ఆయన జీవము, నిత్యజీవము, సత్యమునందు విశ్వాసముంచి మరియు మార్గమునందు ఆనందించువారికి ఆయన వాటిని ఇచ్చెను.

K. నిజమైన ద్రాక్షవల్లి

యోహాను 15:1-11

యేసు జీవమునిచ్చు ద్రాక్షవల్లి, లోతుగా వ్రేళ్ళుగలవు, జీవితమునకు సంబంధించినవన్నియు ఇచ్చును. మనము తీగెలము. ఆయన లేకుండ మనము ఫలములు ఫలించము. నిజానికి ఆయన లేకుండా మనము జీవించలేము. మన క్రైస్తవ జీవితములలో పరిశుద్ధాత్మ ద్వార ఫలమును కనుపరచుటకు మనకు ఆయన సామర్థ్యమును ఇచ్చును. మనము ఫలము లేకుండిన యెడల, పనికిరాని తీగ అగుదుము మరియు ద్రాక్షవల్లి నుండి తొలగింపబడుదుము.

యేసు, పరిపూర్ణ దేవుడు, దేవునికున్న లక్షణములన్నియును యేసుకు కలవు. కుమారునిగ ఆయన వ్యక్తి గనుక మరియు రక్షకుడుగ ఆయన పని, ఆయన యెడల వ్యత్యాసముగల పనులు చూడగలము. మరియు తండ్రియైన దేవునికి ఎదురుగ నున్నవి. మనము మరచిపోని విషయము ఏమనగా యేసు పరిపూర్ణమైన మానవుడు కూడ, అదే సమయమునందు దేవుడై యున్నాడు.

**తరగతి ఐదు : పరిశుద్ధాత్మ వ్యక్తి**

పరిశుద్ధాత్ముడు ఒక వ్యక్తి, వస్తువు కాదు. మూల గ్రీకు నూతన నిబంధనయందు, పరిశుద్ధాత్ముడు పురుష లింగము- అతడు, అది కాదు.

**వ్యక్తిత్వమునకు సంబంధించిన లక్షణములను పరిశుద్ధాత్ముడు కనబరచును :-**

1. ఆయన ఆలోచించును - రోమా 8:27, 1 కొరింథీ 2:10,11; యెషయా11:2

2. ఆయన అనుభూతి చెందెను - ఎఫెసీ 4:20

3. ఆయన నిర్ణయించును - యోహాను 16:13

4. ఆయన నడిపించును - యోహాను 16:13

5. ఆయన ఒప్పింపచేయును- యోహాను 16:8

6. ఆయన పనిచేయును - అ.కా. 8:39,40

7. ఆయన ప్రార్థించును - రోమా 8:26,27

8. ఆయన శోధించును- 1 కొరింథీ 2:10

9. ఆయన నిషేదించును- అ.కా. 16:6,7

10. ఆయన మాట్లాడును - అ.కా.8:29, 10:19,20,13:2

11. ఆయన దూషింపబడగలడు -మత్తయి 12:31

12. ఆయనను గూర్చి అబద్ధము చెప్పబడదు - అ.కా. 5:3,9

13. ఆయన ఎదిరించబడును - అ.కా. 7:51

14. ఆయన దుఃఖపడగలడు - ఎఫెసి 4:30

15. ఆయన ఆరిపోగలడు - 1 థెస్సలోనికయులకు 5:19

16. ఆయన తిరస్కరింపబడును - హెబ్రీ 10:29

ఒక వ్యక్తిగ పరిశుద్ధాత్ముడు ఇతర వ్యక్తులతో సంబంధములు కలిగియుండును.

1. తండ్రితోను మరియు కుమారునితోను పరిశుద్ధాత్ముడు సంబంధములు కలిగియుండును.
   మత్తయి 28:18-20, 2 కొరింథీ 1:21,22, 2 కొరింథీ 13:14, 1 పేతురు 1:2, యూదా 20,21
2. క్రీస్తుతో పరిశుద్ధాత్ముడు సంబంధము కలిగియుండెను - యోహాను 13-17
3. అపోస్తలులు, పెద్ద మరియు సంఘ సభ్యులతో పరిశుద్ధాత్మునికి సంబంధములు కలవు.



పరిశుద్ధాత్ముడు దేవుడు దేవునితో సమానునిగ బైబిలు పరిశుద్ధాత్ముని గూర్చి మాట్లాడెను. (అ.కా.5:3,4)

1 కొరింథీ 2:11 నందు "దేవుని ఆత్మగ" ఆయన పిలువబడ్డాడు.

"క్రీస్తుని ఆత్మగ"ఆయన పిలువబడ్డాడు.

రోమా 8:9 నందు - ఆయన పేరు కూడ దైవ లక్షణములను వివరించుచున్నది.

1. పరిశుద్ధాత్మ - మత్తయి 28:19
2. శాశ్వత ఆత్మ - హెబ్రీ 9:14
3. మహిమ ఆత్మ - 1 పేతురు 4:14
4. జీవ ఆత్మ - రోమా 8:2
5. సత్య ఆత్మ - యోహాను 14:17, 16:13
6. కృపగల ఆత్మ - హెబ్రీ 10:29
7. జ్ఞానపు ఆత్మ - ఎఫెసీ 1:17

బైబిలు పరిశుద్ధాత్మకు దైవ లక్షణములను ఇచ్చుచున్నది.

1. ఆయన సర్వజ్ఞాని - యెషయా 40:13,14; 1 కొరింథీ 2:10,11
2. ఆయన సర్వంతర్యామి- కీర్తనలు 139:7-10
3. ఆయన సర్వశక్తిమంతుడు - యోబు 33:4, రోమా 15:19
4. ఆయన శాశ్వతుడు- హెబ్రీ 9:14

పరిశుద్ధాత్మునిపనులు ఆయనదేవుడని ఋజువు చేస్తున్నాయి

1. సృష్టియందు - ఆది కాండము 1:2,1:26,27; 1 కొరింథీ 8:6, యోబు 26:13, కీర్తనలు 104:30
2. క్రీస్తుని అవతారమునందు - లూకా 1:35, మత్తయి 1:20.
3. లేఖనము ఆవేశమునందు - అ.కా. 1:16, అ.కా.28:25,26, 2 పేతురు 1:20,21

4. విమోచనముయందు - యోహాను 3:5; తీతుకు 3:4-7

**తరగతి ఆరు : త్రిత్వము, దేవుని ఐక్యత**

**త్రిత్వము నిర్వచము :** "కేవలము ఒకే ఒక నిజ దేవుడు గలడు. కాని దేవుని ఐక్యమత్యమునందు ముగ్గురు శాశ్వతముగా కలిసిన మరియు సమముగ కలిసిన వ్యక్తులు కలరు. పదార్థమునందు ఒక్కటే గాని జీవనములో తేడా కలదు" బి.బి.వార్‌ఫీల్డ్

త్రిత్వపు సిద్ధాంతము క్రైస్తవ్యము మరియు అన్ని ఇతర మతములకు వేరుచేయు గొప్పరేఖ

| | | |
|---|---|---|
| యూదులు | : | యహ్వే, కేవలము దేవుడు ఒక్కడే. యేసు మోసగాడు |
| సాయిబులు | : | అల్లా, కేవలము దేవుడు ఒక్కడే. యేసు ఒక ప్రవక్త |
| హైందవులు | : | చాల దేవుళ్ళు కలరు |
| యెహోవా సాక్షులు | : | కేవలము దేవుడు ఒక్కడే. సృష్టియందు యేసు మొట్టమొదట జన్మించినవాడు |
| మోర్‌మన్స్ | : | ఒక్క దేవుడు ఉన్నాడు. మన మందరమును దేవుడు కాగలము, యేసు దేవుడు, నేను దేవుడను కాగలను. |
| అజ్ఞాతవాది | : | దేవుడు మనుష్యులకు తెలియబడలేదని వాదించువాడు |
| నాస్తికుడు | : | దేవుడు లేడని వాదించువాడు |

అది ఎందుకు సంగతి? ఏలయనగా దేవుని ఉనికిని తృణీకరించి రక్షింపబడుట అసాధ్యము. అందుచేత త్రిత్వమునందున్న ప్రతీ వ్యక్తి కార్యమునందు కలిగియుండుట అవసరము. త్రిత్వమునందున్న ప్రతి వ్యక్తి సృష్టియందు కార్యమునందు ఉన్నాడు. త్రిత్వమును నిరాకరించుట అనగా బైబిలును నిరాకరించుట.

**A.** కేవలము ఒకే ఒక దేవుడు కలదు



1. ద్వితీయోపదేశకాండము 6:4 "ఇశ్రాయేలు వినుము.మన దేవుడైన యెహోవా అద్వితీయుడగు యెహోవా"
   యూదుల మూలమైన విశ్వాసపు ఒప్పుకోలు. ఒకే దేవుని మీద పట్టు. నిర్గమ కాండము 20:3;
   యెషయా 44:6 లను కూడ చూడండి.
2. నూతన నిబంధన ఒక దేవుని లేక ఐక్యతను పట్టుపట్టుతున్నది. యాకోబు 2:19 "దేవుడు ఒక్కడని నీవు నమ్ముచున్నావు."
   1 కొరింథీ 8:4,6, ఎఫెసీ 4:3-6,
   1 తిమోతి 2:5 లను కూడ చూడండి.
3. కేవలము నిజ దేవునిగ దేవుడు చెప్పబడ్డాడు.
4. దేవుడు సజీవ వ్యక్తిగ చెప్పబడ్డాడు
5. ఇతర దేవుడు ఎవడును సజీవునిగ లేక సత్యముగ లేఖనమునందు సహించబడలేదు

B. దైవత్వము ఐక్యతనందు,శాశ్వతముగ కలిసిన మరియు సమానముగ కలసిన ముగ్గురు వ్యక్తులు కలరు.

1. పాత నిబంధన ఆధారములు

ఆది కాండము 1:26 "దేవుడు-మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము"

ఆది కాండము 3:22 అప్పుడు దేవుడైన యెహోవా, "ఇదిగో ఆదాము మనలో ఒకనివంటి వాడాయెను"

ఆది కాండము 11:7 మరియు యెషయా 6:8 లను కూడ చూడుడి.

2. పాత నిబంధన వ్యక్తులు వ్యత్యాసము

ఆది కాండము 19:24; యెషయా 59:20, యెషయా 48:16, యెషయా 59:21

3. నూతన నిబంధనపు మూడవ వ్యక్తుల ఆధారములు

**A.** తండ్రి దేవుడు - యోహాను 6:27, 1 పేతురు 1:2

**B.** కుమారుడు దేవుడు - యోహాను 1:1-14

**C.** ఆత్మ దేవుడు - అ.కా. 5:3,4

**C.** లేఖనపు త్రిత్వము ఆధారములు

మత్తయి 28:19, మత్తయి 3:16,17, 2 కొరింథీ 13:14, 1 కొరింథీ 12:4-6, ఎఫెసీ 1:3-14 1 పేతురు 1:2, 1 పేతురు 3:18

**D.** ముగింపులు

1. "త్రిత్వము" అను పదము యొక్క ఉపయోగము లేఖనమునందు లేదు.
2. లేఖనమునందు త్రిత్వము మీద అనేకమైన బలమైన ఆధారములు కలవు.
3. దేవుడు ఆత్మయైయున్నాడు మరియు కనబడడు
4. మూడు ప్రత్యేకమైన వ్యక్తులుగ దేవుడున్నాడు
5. మూడవ వ్యక్తులలో ప్రతీవ్యక్తి సంపూర్ణ దేవుడు, భాగము కాదు లేక దేవుని భాగములు కాదు
6. విధులు మీద ఆధారపడి ముగ్గురు వ్యక్తులు వ్యక్తిగతమైన ప్రత్యేకతలు వేరువేరుగ కలిగియున్నారు.

**A.** తండ్రి

1) ఎన్నిక - 1 పేతురు 1:2

2) ప్రేమ - యోహాను 3:16

3) మంచి కానుకలు ఇచ్చుట - యాకోబు 1:17

**B.** కుమారుడు

1) సాతాను శక్తిని నాశనము చేయుటకు - హెబ్రీ 2:14-18

2) మధ్యవర్తిగ ఉండుటకు - 1 తిమోతి 2:5



3) ప్రాయశ్చిత్తముగ బదులుగ ఉండుటకు - హెబ్రీ 10:3-5, 10-12

4) మన పక్షముగ విజ్ఞాపన చేయుటకు - హెబ్రీ 4:14-16

**C.** పరిశుద్ధాత్ముడు

1) సృష్టి - ఆదికాండము 1:2

2) లేఖనపు ఆవేశము - 2 పేతురు 1:21, 2 తిమోతి 3:16

3) ఒప్పింపచేయు - యోహాను 16:8

4) పునరుత్పత్తి - యోహాను 3:6

5) ఆదరణ - యోహాను 14:16

6) విజ్ఞాపనము - రోమా 8:26

7) పవిత్రము చేయుట - 2 థెస్సలోనికయులకు 2:13

8) ఉద్దేశ్యము నందు ఐక్యత - ఒకే దేవుడు, ఒకే చిత్తము

9) రక్షణ కార్యమునందు ఐక్యమగుట - యాకోబు 1:17

**A.** తండ్రి మానవుని రక్షణ ఉద్దేశ్యమును కలిగెను

**B.** కుమారుడు మానవుని రక్షణ కొరకు మూల్యము చెల్లించెను

**C.** రక్షణ ప్రక్రియ పరిశుద్ధాత్ముడు చేయును

**తరగతి ఏడు : మానవుడు మరియు అతని పాపము సమస్య**

దేవుని యొక్క ధర్మశాస్త్రమును అతిక్రమించుటయే పాపము

రోమా 3:23 - పాపము చేసిరి. మహిమను పొందలేకపోయిరి

రోమా 5:19 - అవిధేయత

తీతుకు 2:14 - ధర్మశాస్త్రము లేకుండ

లేవీయకాండము 26:40 - ధర్మశాస్త్రము లేకుండుట

నిర్గమ కాండము 23:21 - తప్పిదము

ఎఫెసీయులకు 2:1 - అతిక్రమము

1 పేతురు 4:18 - దేవుడు లేకుండుట

సామెతలు 11:31 దుష్టత్వము

రోమా 11:20 అవిశ్వాసము

1 యోహాను 1:9 నీతిలేకుండుట

1 తిమోతి 1:9 – పరిశుద్ధత లేకుండుట

పాపమనునది ప్రాముఖ్యముగ స్వార్ధపూరితమైన గర్వము – యెషయా 53:6

ధర్మశాస్త్రము రక్షింపజాలదు – గలతీయులకు 3:21

పాపమనగా ఎట్టిదో చూపుటకు ధర్మశాస్త్రము ఇవ్వబడెను – రోమా 7:7

సకల జనులు పాపులు – ద్వితీయోపదేశ కాండము 6:4, మత్తయి 22:37, 2 తిమోతి 3:2–4, రోమా 8:7

ఎఫెసీయులకు 4:18, రోమా 7:18

సకల జనులు పాపపు అపరాధభావముతో ఉండిరి – రోమా 3:23, రోమా 1:18–20

లోపల నుండి పాపపు కార్యములు వచ్చును – మత్తయి 15:19, మత్తయి 5:21, యాకోబు 1:13–15

పాపము సర్వతోముఖమైనది 1 రాజులు 8:46, కీర్తనలు 143:2, సామెతలు 20:9, ప్రసంగి 7:20, లూకా 11:13, రోమా 3:10,12; రోమా 3:23, గలతీ 3:22, యాకోబు 3:2, 1 యోహాను 1:8

సమస్త సృష్టిని పాపము తాకినది

1. మరణము తెచ్చినది – ఆదికాండము 2:17, ఆదికాండము 3:19, 1 కొరింథీ 15:22
2. భూమి మీద మరియు మొలచుట మీద శాపము – ఆదికాండము 3:17–19, రోమా 8:21
3. మానవుడు మరియు జంతువులు మధ్య యుద్ధము – ఆదికాండము 3:4

**తరగతి ఎనిమిది : దేవుని రక్షణ ప్రణాళిక**

సృష్టికి ముందుగ ప్రణాళిక ఉండెను – ఎఫెసీ 1:4

బైబిలునందు మరియు యేసుక్రీస్తులో అది తెలియజేయబడెను

ఆదికాండము 3 నందు ఇది ఆరంభమగును



ప్రకటన గ్రంథమునందు ఇది సమాప్తి అగును

యేసు పరిపూర్ణ అర్పణము – హెబ్రీ 9:26, మార్కు 10:46, హెబ్రీ 2:9, 1 యోహాను 3:5, 1 యోహాను 1:29, యెషయా 53:6, 2 కొరింథీ 5:21

రక్షణ కేవలము యేసే మార్గము – యోహాను 14:6, యోహాను 3:16

ఇదే రక్షణ సువార్త – 1 కొరింథీ 15:1–5

1. నా స్థానములో క్రీస్తు మరణించెను – యెషయా 53:5, రోమా 5:8,
   1 కొరింథీ 15:3, యోహాను 10:11 2 కొరింథీ 5:21,
   1 పేతురు 2:24, 1 పేతురు 3:18
2. దేవుని న్యాయమును క్రీస్తుని మరణము సంతృప్తము చేసెను
   రోమా 3:25,1 యోహాను 2:2, హెబ్రీ 2:17
   రోమా 5:10, 2 కొరింథీ 5:13, ఎఫెసీ 2:16
3. క్రీస్తుని మరణము మనలను దేవునితో సమాధానపరచునది
   పూర్తిగ దేవుని కార్యము
   1. మన పాపములలో మనము నిస్సాహాయులము
   2. ఆయన దీనిని రూపొందించెను
   3. ఆయన నిరూపించెను
   4. ఆయన గ్యారంటీ భరోసా ఇచ్చుచున్నాడు

**తరగతి తొమ్మిది : మూడవ జీవితము లేక క్రీస్తునందు నూతనత్వము**

తిరిగి జన్మించుటతో ఇది ప్రారంభమగును – యోహాను 3:3–6

నేను నూతన జీవిగ అయితిని – 2 కొరింథీ 5:17, ఎఫెసి 2:1–10, ఎఫెసీ 4:23–24

నేను పాపపుశక్తి నుండి విడిపింపబడితిని

పాపము విషయమై నేను చచ్చినవాడను – రోమా 6:2,7

నేను పాపము చేయనవసరము లేదు – రోమా 6:12–14

గతముయొక్క బంధకములనుండి నేను విడిపింపబడితిని – రోమా 8:2,15

మంచి పనులు చేయుటకు నేను ఆయత్తపడ్డాను – రోమా 12:6–21,
కొలస్సీ 1:9–12
అనుదినము పరిశుద్ధునిగ ఇకను ఎక్కువగ అయితిని – 1 పేతురు 1:13–23,
2 పేతురు 1:3–11,
యూదా 20–23

**తరగతి : పది రెండు ఆజ్ఞలు, నూతన ఆజ్ఞ మరియు గొప్ప పని**

విశ్వాసులముగ మనము ధర్మశాస్త్రమునకు లోబడినవారము కాదు, గాని కృప క్రింద యుంటిమి–రోమా 7:6
అది మనము పవిత్రులుగ నుండుటకు స్వేచ్ఛనిచ్చును (రోమా 6:4,5)
పాపము చేయుటకు అనుమతి కాదు (రోమా 6:15)
కనుక యేసు మనకు ఆజ్ఞాపించుచున్నాడు.

A. దేవుని పరిపూర్ణముగ పూర్తిగా ప్రేమించవలెను – మార్కు 12:29–33
1. నా పూర్తి హృదయముతో –యేసునందు నూతనముగ
2. నా పూర్తి ఆత్మతో – యేసుచేత రక్షించబడితిని
3. నా పూర్తి మనస్సుతో – పరిశుద్ధాత్మచేత తెరువబడెను
4. నా పూర్తి శక్తిచేత – అంతరంగమందున్న యధార్ధతచేత బయటి క్రియలు కనబడును

B. నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుము – మనము ఎదుర్కొను ప్రతి పొరుగువాడు

C. ఒకరినొకడు ప్రేమించుట – యోహాను 13:34,35
1. క్రీస్తునందున్నమన సహోదరులు మరియు సహోదరిలు
2. కంటికి కనిపించు మన క్రియలు మన హృదయమును ప్రతిబింబించు

D. వెళ్ళుట – మత్తయి 28:19,20



1. సువార్తను పంచుకొనుడి
2. బాప్తీస్మమిచ్చుచు – సంఘపు సహవాసమునకు ఇతరులను తీసుకొనిరండి
3. భక్తిమీద బోధించుము లేక ఇతరులను శిష్యులనుగ చేయుడి
4. నా జీవితము ద్వార సువార్త వెదజల్లబడాలి

రోమా 5:10, 2 కొరింథీ 5:13, ఎఫెసీ 2:16

**తరగతి పదకొండు : ఆత్మ – నింపుదల జీవితము ఫలములచే ఋజువగును**

గలతీ 5:16 “ఆత్మచేత నడచుట”ను సూచించుచున్నది. ఆత్మచేత నడచుట అనగా విశ్వాసి జీవితమునందు ఆత్మీయఫలము సాక్ష్యమని పౌలు చెప్పుచున్నాడు.

పవిత్రులము అగులాగునను, క్రీస్తు పోలికలోనికి ఎక్కువ వచ్చులాగున పరిశుద్ధాత్ముడు మనకు బోధించును. తర్ఫీదునిచ్చును మరియు నడిపించును. మనకు మార్పు తీసుకొనివచ్చుటకు ఆయన మనయందు ఉండును. హెబ్రీ 5:11–14 ప్రభువు యొక్క జ్ఞానమునందు మనము పరిపక్వము చెందవలసిన అవసరతను మాట్లాడుతుంది. ఎఫెసి 4:1–6 మరియు యోహాను 17:20,21 ఆత్మయందు ఐక్యతయందు ఆనందమును చెప్పుచున్నది. మనము క్రీస్తుతో ఐక్యమైతిమి. సంఘము శరీరముతో ఏకమైతిమి, ప్రతి విశ్వాసితో ఐక్యమైతిమి.
2 కొరింథీ 6:1–7 పరిశుద్ధాత్మయందు పరిచర్యను గూర్చి మాట్లాడుచున్నది.
2 పేతురు 1:5–9 క్రీస్తుయొక్క జ్ఞానములో ఫలములను గూర్చి మాట్లాడుచున్నది.
గలతీ 5:22,23 విశ్వాసి జీవితములో కనబడు కొన్ని ఫలముల పట్టిక కలదు. ఇవి దేవుని కొన్ని లక్షణములు

1. ప్రేమ – 1 యోహా 4:16
2. సంతోషము – రోమా 14:17
3. సమాధానము – రోమా 14:17
4. దీర్ఘశాంతము – 2 పేతురు 3:9
5. దయాళుత్వము – రోమా 11:22

6. మంచితనము - లూకా 18:19
7. విశ్వాసము - విలాపవాక్యములు 3:23
8. సాత్వీకము - 2 కొరింథీ 10:1
9. ఆశ నిగ్రహము - యెషయా 53:7

మన జీవితములలో ఆత్మీయ ఫలములు ఫలించుచుండగా, మనము క్రీస్తుని పోలికలో ఎక్కువగ అగుదము.

మనము క్రీస్తును పోలినట్లు ఎక్కువగ ఉన్నచో, మన జీవితములు ఎక్కువ ఆత్మీయ ఫలములతో ఫలించును. జాగ్రత్తగా ఉండుడి.

ఆత్మను దుఃఖపెట్టకుడి - ఎఫెసీ 4:30

ఆత్మను ఆర్పకుడి - 1 థెస్సలోనికయులకు 5:19

ఒక వ్యక్తి జీవితములో ఆత్మఫలము ఫలింపలేకుండిన యెడల వారు రక్షణ పొందలేదు అనుటకు ఎక్కువగ సాధ్యము లేదు.

**తరగతి పన్నెండు : అనుసరించు లేక రూపాంతరము - రోమా 12:1,2**

మానవుడు జీవించుటకు రెండు దారులు కలవు - అతడు లోకమును అనుసరించి బ్రతుకుతాడు లేక తన క్రియలను నియంత్రించు నూతనమైన ఆత్మీయ లోకమునకు రూపాంతరము చెందుచు బ్రతుకుతాడు. వేరే ప్రత్యామ్నాయం లేదు. ఇది లేక అది.

ఈ లోకమును అనుసరించి నడవాలని పౌలు విశ్వాసులను బ్రతిమాలుచున్నాడు.

1. ఒక విశ్వాసి నిజముగ అనుసరించగలడా?
2. విశ్వాసి పాపపు సంకెళ్ళనుండి విడిపించబడినాడు, కనుక అతడు పరిశుద్ధ జీవితము జీవించును
3. విశ్వాసి పరిశుద్ధ జీవితము ఫలించుట పరిశుద్ధాత్ముని కార్యముగ ఉంది.
4. లోకమును అనుసరించకుండుటకు విశ్వాసి పాక్షికముగ భాధ్యత వహించవలెను.



A. మీ శరీరమునులను అర్పించవలెను
B. సజీవ సమర్పణముగా
C. పరిశుద్ధజనముగ
D. దేవునికి అంగీకారముగ
E. సేవించుట

విశ్వాసులు రూపాంతరము చెందవలెనని పౌలు అడుగుచున్నాడు.

1. విశ్వాసి తనకు తానుగ రూపాంతరము చెందగలడా?
2. రూపాంతరము ఒక శాశ్వతమార్పును తీసుకొనివచ్చును.
3. అవసరతను గుర్తెరుగుట ద్వార మరియు పరిశుద్ధాత్ముని కార్యమునకు అనుమతించుట ద్వార మనస్సుమారి నూతనమగుతుంది.

   తీతుకు 7:5 - పరిశుద్ధాత్మునిపనిలో కొనసాగింపు
4. ఏది మంచిది - నీ జీవితములో దేవుని చిత్తము కనపరచుకొనుము

   A. దేవుని ఏది సంతోషపెట్టునో దానిని నేర్చుకొనుము - ఎఫెసీ 5:10

   B. దేవుని చిత్తమును అర్థము చేసుకొనుము - ఎఫెసీ 5:17

   C. దేవుని జ్ఞానమును ఆశించుము - కొలస్సీ 1:19

   రూపాంతరము తెచ్చుటకు పరిశుద్ధాత్ముడు మనలోను మరియు మనతోను కార్యము చేయుచున్నాడు

   కొనసాగింపు క్రియ, ఈ జీవితములో ఎన్నడును అంతము చెందదు.

**తరగతి పదమూడు. సంఘము : సహవాసము మరియు ఆరాధన**

అపోస్తలుల కార్యములు గ్రంథములో సంఘము ఆరంభమయ్యెను

1. మందిరమునందు ఆరాధనలో కొనసాగుట కాదు
2. పూర్తిగ నూతనమైనది
3. యేసుని సంఘము - మత్తయి 16:18

4. సార్వత్రిక సంఘము – విశ్వాసుల సంపూర్ణ శరీరము

ఎఫెసి 5:25, హెబ్రీ 12:23, 1 కొరింథీ 12:13

స్థానిక సంఘమునకు వ్యవస్థ కలదు.

1. సిద్ధాంతపరమైన ప్రమాణము – అ.కా. 2:42
2. ప్రత్యేక కార్య వ్యవహారములు – అ.కా. 2:41–46
3. నాయకులు – అ.కా. 14:23
4. నిర్ధిష్టమైన కూడిక సమయము – అ.కా. 20:7
5. క్రమబద్ధములు – 1 కొరింథీ 14:26–40

**సంఘమునకు విధులు కలవు**

1. బాప్తీస్మము

A. ఆజ్ఞాపించబడినది – మత్తయి 28:19

B. రక్షణకు కోరబడలేదు – లూకా 23:43

C. క్రీస్తుతో గుర్తింపు – రోమా 6:3, కొలస్సీ 2:12, 1 పేతురు 3:21

2. ప్రభురాత్రి సంస్కారము

A. ప్రభువుచేత చేయబడినది – 1 కొరింథీ 11:23

B. క్రీస్తుని జ్ఞాపకముంచుకొనుట – 1 కొరింథీ 11:24

C. క్రీస్తుని మరణమును ప్రకటించుట కొరకు – 1 కొరింథీ 11:26

D. క్రీస్తుని రాకడ ప్రవచనము – 1 కొరింథీ 11:26

E. విశ్వాసుల సహవాసము – 1 కొరింథీ 10:16

దేవుని మహిమపరచు స్థలము సంఘము – రోమా 15:6,9, ఎఫెసీ 1:5,12,14,18; ఎఫెసీ 3:21; 2 థెస్స 1:12, 1పేతురు 4:11

దేవుని ఆరాధించుటకు స్థలము సంఘము

1 యోహాను 4:23,24



A. ఆరాధన ఒక స్థలమునకు పరిమితము కాదు

B. దేవుని సత్యముతో ఆరాధన జరుగవలెను

C. ఆరాధన కార్యము హృదయమునుండి రావలెను

2. కీర్తనలు 105:1–8

ఆయన నామములో మహిమ – ఆయన ఎవరు?

ఆయన అద్భుతములను చెప్పుట – ఆయన ఏమి చేసెను?

ఆయన వాగ్దానములలో ఆనందించుట –ఆయన ఏమి చేయును

సంఘములో ఎందుకు ఆరాధింపవలెను?

1. హెబ్రీయులకు 10:24,25
2. ప్రోత్సాహము కొరకు
3. బలము కొరకు
4. వృద్ధి కొరకు
5. ఐక్యత కొరకు

**తరగతి పదునాలుగు : పరలోకము మన గొప్ప నిరీక్షణ**

అది ఒక వాస్తవమైన భౌతికమైన స్థలము – ప్రకటన 21:2–22:5

2. భౌతికపరమైన కొలతలు అది కలిగియుండెను – ప్రకటన 21:16

A. ద్వారములు – ప్రకటన 21:12

B. గోడ – ప్రకటన 21:18

C. వీధి – ప్రకటన 21:21

3. భౌతికమైన దీవెనలు అది కలిగియుండెను – నది,వృక్షము–ప్రకటన 22:1

అందు నివాసము చేయువారు కలరు.

1. జనులు – ప్రకటన 21:27, 22:3–5
2. ప్రభువు – ప్రకటన 21:22

అది అనుభవములు కలది

1. రాజులు - ప్రకటన 21:24,26

2. క్రీస్తుతో రాజ్యము చేయువారు - ప్రకటన 22:3-5

అది దీవెనలు కలిగియున్నది

1. దేవునియొక్క సన్నిధి - ప్రకటన 22:3

2. శాపము ఇక లేదు - ప్రకటన 22:3

3. అత్యధికమైన కృపా మహదైర్యము - ఎఫెసీ 2:6

4. విశ్రాంతి - హెబ్రీయులకు 4:9

ఇది పూర్తిగ నరకమునకు వ్యతిరేకమైనది

1. నరకము వాస్తవమైనది

2. నరకము శాశ్వతమైనది

3. నరకమనగా దేవునినుండి పూర్తిగా వేరుచేయబడుట

4. నరకమనగా నిరంతరం మిక్కిలి బాధ

**తరగతి పదిహేను : ముగింపు ఆలోచనలు మరియు ప్రశ్నలు మరియు జవాబులు**